COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేదీ : 7.12.2017.**

**శ్రీయుత విజయానంద్ గారికి,**
మేనేజింగ్ డైరెక్టర్,
ఎపి జెన్‌కో.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ఎపి జెన్‌కో ఎం.డి.కి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : ఆర్.టి.పి.పి. 4వ దశ నిర్మాణంలో పాల్గొన్న స్థానిక కార్మికులకే నియామకంలో అవకాశం ఇవ్వాలని కోరుతూ........**

కడప జిల్లాలో ఉన్న రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు (ఆర్.టి.టి.పి) 4వ దశ క్రింద మరో 600 మెగావాట్ల సామర్థ్యంతో యూనిట్ నిర్మాణం చేపట్టారు. ఈ నిర్మాణంలో దాదాపు 800 మంది స్థానికులు పని చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించబోతున్న ఈ సమయంలో స్థానిక అధికార పార్టీ నాయకులు వీరిని కాదని తమ అనుచరులను ఉద్యోగాల్లోకి తీసుకునేలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది అన్యాయం.

ఆర్.టి.పి.పి 2 మరియు 3వ దశ నిర్మాణంలో పనిచేసిన స్థానిక కార్మికులనే ఉత్పత్తి నిర్వహణ, అవుట్‌సోర్సింగ్ పనుల్లో నియమించారు. అప్పుడు సుమారు 900 మందికి ఉపాధి దొరికింది. చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన నిరుద్యోగులను, భూ నిర్వాసితులను సుమారు 200 మందిని కాంట్రాక్టు ఉద్యోగాల్లో నియమించారని సమాచారం. అదే విధంగా ఇప్పుడు 4వ దశ నిర్మాణంలో పాల్గొన్న వారికి కూడా ఉద్యోగ అవకాశం కల్పించాలని కాంట్రాక్టు కార్మికులు కోరుతున్నారు. 5 సంవత్సరాలపాటు తక్కువ వేతనాలతో, నిర్మాణ పనులు పూర్తి చేయడంలో కార్మికులు కీలకపాత్ర వహించారు. అందువలన 4వ దశ నిర్మాణ పనుల్లో పని చేసిన స్థానిక కార్మికులకు అక్కడ అవసరమయ్యే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో నియమించేలా చర్యలు తీసుకోవడం న్యాయం. కనుక తమరు కార్మికుల విజ్ఞప్తిని పరిశీలించాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి